వైఎస్సార్ సీపీని గెలిపిస్తేనే సంక్షేమం



కొండూరులో ఓట్లను అభ్యర్థిస్తున్న దూలం అనుపమ, నాయకులు



వడాలిలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి, నాయకులు

కలిదిండి: ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయంని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు శ్రీఅనుపమ అన్నారు. కొండూరు సచివాలయ పరిధిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరారు. క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రవికుమార్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం

ముదినేపల్లి రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని వడాలిలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావును తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించడంతో పాటు సునీల్‌కుమార్‌యాదవ్‌ను ఏలూరు ఎంపీగా అత్యధిక ఓట్లతో గెలిపించాలన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ మరీదు దుర్గశ్రీ పాల్గొన్నారు.

ఉనికలిలో..

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ పెద్ద కోడలు దూలం అనుపమ బుధవారం మండలంలోని ఉనికలిలో ఇంటింటి ప్రచారం చేశారు. జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు.



ఉనికలిలో పార్టీ ప్రచారం చేస్తున్న దూలం అనుపమ

క్లుప్తంగా

ఎమ్మెల్యే డీఎన్నార్‌కు పరామర్శల వెల్లువ



కైకలూరు: ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి వందలాది మంది అభిమానులు, నాయకులు పరామర్శించారు. కైకలూరు నివాసంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు అనేక మంది వచ్చి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక వెలంపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు డీఎన్నార్‌ను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఉభయగోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ ఎన్నికల సమన్వయకర్త బీవీ రావు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టరు జి.సంధ్య, వక్ఫ్‌బోర్డు సభ్యులు చాన్‌బాషా, నాయకులు కొయ్య గంగయ్య, ఉప్పలపాటి జయదేవ్, కందుల వెంకటేశ్వరరావు, జుంగా మోహన్, నీలపాల వెంకటేశ్వరరావు, చిట్టూరి బుజ్జి, అలపాడు, దానిగూడెం నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ అందరూ పార్టీ ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని కోరారు.

మంచి పనులు చేశాం.. మరోసారి అవకాశం ఇవ్వండి



కైకలూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ అదవి కృష్ణ

కైకలూరు: నియోజకవర్గంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఎన్నో మంచి పనులు చేశారని మళ్లీ ఆయనకు ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఎంపీపీ అడవి కృష్ణ ఓట్లు బుధవారం అభ్యర్థించారు. కైకలూరు పంచాయతీలో 5,6 వార్డుల్లో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు పంజా రాంబాబు, కొండ మాధవ సుబ్బారావు, ఏసు, సమయం వీరాంజనేయులు, సాయి, చిన్ని, తోట మహేష్, శ్రీను, నాగు, సురేష్, రమేష్, రాంబాబు, లాజరు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మద్దతుగా ముస్లింల ప్రచారం



కైకలూరు పెద్ద మసీదు సెంటర్‌లో ముస్లిం ప్రచారం

కైకలూరు: వైఎస్సార్ సీపీ విజయంలో ముస్లింలు కీలకపాత్ర వహిస్తున్నారని రాష్ట్ర, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ రఫీ చెప్పారు. కైకలూరు పెద్ద మసీదు సెంటర్‌లో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. పెద్ద ఎత్తున ముస్లిం యువత పాల్గొన్నారు. నాయకులు షేక్ మూసా, కలిదిండి రెహ్మాన్, ఆసనీఖాన్, అబ్దుల్ కమల్ నాజర్, గాలిబ్‌బాబు, ఎస్‌డీ.బాషా, అలీమ్, బషీర్‌లైన్, మహమ్మద్ అమీర్, ఎండీ.జబీబుల్లా, కరీముల్లా బాషా, ఫిరోజ్‌ఖాన్, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

పేదల ప్రగతికి ప్రతి రూపం జగన్

యలమర్రు(పెదపారుపూడి): గత ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతి రూపంగా నిలిచారని పామర్రు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని యలమర్రు, చినపారుపూడి, అప్పికట్ల, జువ్వనపూడి, ఈదులమద్దాలి, భూషణగుళ్ల, పెదపారుపూడి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారన్నారు. జగనన్న పాలనలో తాను ప్రజలకు సేవకుడిగా పని చేసి నియోజవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను గెలిపించాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష, ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ ఎంపీపీలు పొనుగుమాటి రజిని, వెలగల పద్మ, సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు చీకుర్తి వరప్రసాద్, పల్లా అరవింద్, తుమ్మల కోటేశ్వరరావు, ఎలిసి డేవిడ్‌రాజు, చిగురుపాటి శ్రీధర్, ఆల రమేష్ పాల్గొన్నారు.

● టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

కొండిపర్రు(పామర్రు): మండలంలో కొండిపర్రు శివారు దేవానందపురంలో టీడీపీ నుంచి పలువురు నాయకులు వైఎస్సార్ సీపీలోకి బుధవారం చేరినట్లు ఎంపీటీసీ సభ్యుడు తలారి మహేష్ తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై టీడీపీని వదలి వైఎస్సార్ సీపీలోకి వస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు తలారి వెంకటేశ్వరరావు, తలారి నాగ వెంకటేశ్వరరావు, యూత్ లీడర్లు ఆంజనేయులుబాబు, తలారి సునీల్‌తోపాటు 50 మందికి పైగా పార్టీలో చేరారు.

ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

గుడివాడ టౌన్: ఎన్నికల కమిషన్ అనేది స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ అని అది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి పేర్కొన్నారు.ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌గోయింగ్ పథకాలకు చెందిన సొమ్మును లబ్ధిదారుల ఖాతాలో వేయకుండా ఆదేశాలు జారీ చేయడం విచారకరమన్నారు. చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్ ప్రజలకు శాపంగా మారారన్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని కోరారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి

గుడివాడ టౌన్: ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడు బాధ్యతగా స్వీకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. బాలసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగించుకోండి అంటూ ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం ఇనకుదురు జైహింద్ సెకండరీ స్కూల్లో 8వ తరగతి విద్యార్థిని చిత్రించిన ఓ ఫ్లెక్సీ ఎందరినో ఆకర్షిస్తుందని అన్నారు.

కొడాలి నానికి మద్దతుగా ప్రచారం



గుడివాడరూరల్: సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి ప్రజలందరూ వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని ఆ పార్టీ నాయకులు చిన్ని సత్య దుర్గాప్రసాద్, గుత్తా నాని పేర్కొన్నారు. మండలంలోని బొమ్ములూరులో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతిఒక్కరూ తమ రెండు ఓట్లు ఫ్యాన్‌గుర్తుపై వేసి మరోసారి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా చిన్ని, గుత్తా మాట్లాడుతూ గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే కొడాలి నానికి అత్యధిక మెజార్టీ వస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కర్రే నాని, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

మొవ్వ: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, కైలే ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. పెదపూడిలో జరిగిన ప్రచారంలో సర్పంచ్ తాతా రజిని, నాయకులు రాంబాబు, పులి రాజాబాబు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ జయమంగళ ప్రచారం

మండవల్లి: మండలంలోని కొల్లేటి లంక గ్రామాల్లో గురువారం ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎమ్మెల్సీ కార్యాలయ సిబ్బంది బుధవారం పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు పులపర్రు, సాయంత్రం 4 గంటల నుంచి చింతపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని తెలిపారు.

చేపల చెరువు నందు చేపలు పెంచుకొను లైసెన్సు హక్కునకు టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ-ధర్మదాయ శాఖ, ఏలూరు జిల్లా, కైకలూరు మండలంలోగల ఈ క్రింది పేర్కొబడిన దేవాలయములకు సంబంధించిన చేపల చెరువుల నందు చేపలు వేసి పెంచుకొను లైసెన్స్ హక్కునకు ది. 16-05-2024వ తేదీన 3 సంవత్సరముల కాలపరిమితికి అనగా 2024-2025 సం॥ నుండి 2026-2027 సం॥ వరకు టెండర్-కం-బహిరంగ వేలంపాట G.O.M.S. No. 426, Revenue (Endowments) డిపార్టమెంట్ తేది. 9-11-2015 అనుసరించి దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో సంస్థ కార్యనిర్వహణాధికారిచే నిర్వహించబడును.

వ. నెం.	దేవస్థానము పేరు గ్రామము, మండలం	భూములు ఉన్న గ్రామం	ఓ.సర్వే. నెం.	విస్తీర్ణం	ధరావత్తు రూ.	బహిరంగ వేలం జరుగు తేదీ సమయం మరియు ప్రదేశం
1.	శ్రీ రామేశ్వర స్వామి వారి దేవస్థానము, కైకలూరు	కైకలూరు (గ్రా) కైకలూరు (మం)	85	3-35	25,000/-	ది. 16-05-2024 తేదీ గురువారం మధ్యాహ్నం గం॥ 11-30 ని॥లకు శ్రీ శ్యామలాంబ ఆలయ ప్రాంగణం, కైకలూరు వద్ద
2.	శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము, కైకలూరు	కైకలూరు (గ్రా) కైకలూరు (మం)	405	4-64	50,000/-	ది. 16-05-2024 తేదీ గురువారం మధ్యాహ్నం గం॥ 12-30 ని॥లకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం, కైకలూరు వద్ద
		భుజబలపట్నం (గ్రా), కైకలూరు (మం)	81	5-00	50,000/-	
3.	శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము, వరాహపట్నం	రాచపట్నం (గ్రా) కైకలూరు (మం)	144	2.05	10,000/-	ది. 16-05-2024 తేదీ గురువారం మధ్యాహ్నం గం॥ 1-00 లకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము, వరాహపట్నం వద్ద
4.	శ్రీ కనకలింగేశ్వరస్వామి వారి దేవస్థానము, ఆటపాక	ఆటపాక (గ్రా) కైకలూరు (మం)	65	1.00	10,000/-	ది. 16-05-2024 తేదీ గురువారం మధ్యాహ్నం గం॥ 2-00 లకు శ్రీ కనకలింగేశ్వర స్వామి వారి దేవస్థానము, ఆటపాక వద్ద
5.	శ్రీ శ్యామలాంబ అమ్మ వారి దేవస్థానము, కైకలూరు	కైకలూరు (గ్రా) కైకలూరు (మం)	84	7-62	50,000/-	ది.16-05-2024 తేదీ గురువారం మధ్యాహ్నం గం॥ 11-30ని.లకు శ్రీ శ్యామలాంబ ఆలయ ప్రాంగణము, కైకలూరు వద్ద

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం G.O.M.S. No. 426 రెవిన్యూ (దేవదాయ-ధర్మదాయ శాఖ-1) డిపార్టమెంట్ తేది. 9-11-2015 ప్రకారం హెచ్చుపాటదారుడు ప్రతీ సంవత్సరం య. 1 కి మొదట సంవత్సరం మక్తాపై 2వ సంవత్సరం 10% పెంపుదల, మూడవ సంవత్సరమునకు 2వ సంవత్సరం మక్తాపై 10% పెంపెదల చేయు నిర్ణయం.

హెచ్చుపాటదారుడు పాట అయిన వెంటనే హెచ్చు పాట మొత్తమును ఒక సంవత్సరం లీజు ముందుగా చెల్లించవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

కైకలూరు, ది. 30-4-2024 — వి.ఎస్.కె. శేఖర్, కార్యనిర్వహణాధికారి

IDBI BANK — ఐ.డి.బి.ఐ. బ్యాంక్ లిమిటెడ్

డోర్ నెం.46-22-11, కర్రి సూరిరెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్ రోడ్, రాజమండ్రి - పిన్-533103

ఇ-వేలం ద్వారా అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

[illegible] 11-12-2015 [illegible] 01-03-2018 [illegible] "ఎక్కడ ఏది ఉన్నదో అదే", "అక్కడ ఏది ఉన్నదో అదే" మరియు "కొనుగోలుదారుడు మాత్రమే బాధ్యత వహించు" పద్ధతిలో స్థిరాస్తులను విక్రయించబడలాయి.

ఐడిబిఐ బ్యాంక్ వారికి 30-11-2015 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తములు రూ.6,88,03,082/- [illegible] 01-05-2015 [illegible] 06.06.2024 న వేలం వేయబడ ఆరంభమవుతుంది.

రుణగ్రహీతలు/హామీదారుల పేర్లు: [illegible]

స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర	ధరావత్తు
[illegible]	రూ. 21,60,000/-	రూ. 2,16,000/-

కనీస బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

వేలం యొక్క తేది & సమయం : 06.06.2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం : 05.06.2024 సా॥ 4.00 గం॥ల లోపు

ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం : ప్రతి రోజూ ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

బిడ్ డాక్యుమెంట్ నందు చెప్పబడిన నియమనిబంధనలు & షరతులు యొక్క సారాంశం :

1. [illegible]
2. [illegible] M/s C1 India Pvt. Ltd [illegible]
3. [illegible]
4. [illegible] www.idbibank.in [illegible] www.bankeauctions.com [illegible]
5. [illegible] www.bankeauctions.com [illegible] www.idbibank.in [illegible]
6. [illegible]
7. [illegible]

(బి) CBI, ACB, విశాఖపట్నం 26-04-2018 & 06-07-2021 నాటి లేఖ CBI నుండి [illegible] SRO [illegible]

(సి) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం 08-06-2018 నాటి లేఖ ద్వారా [illegible]

(డి) 2018 ఎఫ్‌ఐఆర్ నెం. ఆర్‌సి 02 (ఎ)లోని [illegible]

తేది : 08.05.2024, ప్రదేశం : రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్

FORMAT C-1

(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **KODALI SRI VENKATESWARA RAO (NANI)**, S/o (Late) Kodali Arjuna Rao, aged 52 years, resident at D. No: 10/154-D4, 2nd Lane, Rajendra Nagar, GUDIVADA - 521301, Krishna District, Andhra Pradesh.

Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party.**

Name of Election : Andhra Pradesh Legislative Assembly.

Name of Constituency : 72 –Gudivada.

I KODALI SRI VENKATESWARA RAO (NANI), (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) . Pending Criminal Cases.

Sl. No.	Name of the court	Case No. and Dated	Status of the case	Sections of Acts concerned and brief description of offence(s)
1	Criminal Appeal No CRLA/133/2012 XI Additional District Judge, Gudivada	91/2005 Mudinepalli PS, Mudinepalli	Appeal Pending against the order of the Honble Judicial 1st class Magistrate court, kaikuluru.	152,353,426 of IPC Public Duty obstruction
2	CC No. 44/2018 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's)	191/2016 Suryaraopet Police Station, Vijayawada	Case is disposed on acquittal on 11-07-2023	143,291,341,188 R/W 149, 32 of IPC Unlawful Assembly
3	CC No: 46/2018 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's)	172/2016 Governerpet Police Station Vijayawada	Case is disposed on acquittal on 23-05-2023	143, 290, 188,341 R/W 34 of IPC Unlawful Assembly
4	CC No: 27/2018 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's)	473/2015 Krishnalanka Police Station Vijayawada	Case is disposed on acquittal on 17-03-2024	341, 188, 290 of IPC Wrongfully restrain of free flow of traffic, Then disobeying of lawful orders promulgated by the police officer causing public nuisance
5	CC No: 2/2022 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's)	215/2018 1 Town Police Station Gudivada	Case is disposed on acquittal on 04-01-2024	143, 147, 353 R/W 149 of IPC Unlawful Assembly

(B) Detials about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Hon'ble First Class Judicial Magistrate Court, Kaikaluru	Public Duty Obstruction (Sec. 152,353,426 of IPC) Sentenced to RI for a period of One Year and fine of Rs.1,000/- U/s 353 and Rs.1,000/- U/s 426 (Sentenced stayed by Appellate Court)	RI for a period of 1 Year U/S 353 of IPC and fine of Rs. 1,000/- for U/s 353 and 1,000/- fine for U/s 426 (Appeal Pending with 11th district Judge Court, Gudivada

In the case of election to council of States or election to Legislative Council by MLA's mention the election.

Sd/- KODALI SRI VENKATESWARA RAO (Nani)
YSRCP, MLA Contesting Candidate for 72-Gudivada

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



గుడివాడ టౌన్: జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో ప్రజలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని ఆ పార్టీ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో 13వ వార్డు బాపూజీనగర్‌కు చెందిన 100 మంది పార్టీలో చేరారు. వార్డు ఇన్‌చార్జి వెంకటేశ్వరరావు, నాయకులు అనిల్, పింకి, కరుణాకరరావు సారథ్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో బి. సందీప్, పి. చందు, కె. వెంకటేశ్వరరావు, ఎండీ యాసిన్, రాజేష్, దుర్గా ప్రసాద్, జానకిరాజు ఉన్నారు.

కొండిపర్రులో..

కొండిపర్రు(పామర్రు): మండలంలో కొండిపర్రు శివారు దేవానందపురంలో టీడీపీ నుంచి పలువురు నాయకులు వైఎస్సార్ సీపీలోకి బుధవారం చేరినట్లు ఎంపీటీసీ సభ్యుడు తలారి మహేష్ తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై టీడీపీని వదలి వైఎస్సార్ సీపీలోకి వస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు తలారి వెంకటేశ్వరరావు, తలారి నాగ వెంకటేశ్వరరావు, యూత్ లీడర్లు పస్తేల ఆంజనేయులుబాబు, తలారి సునీల్‌తోపాటు 50 మందికి పైగా వైఎస్సార్ సీపీలో చేరారు.

పథకాల కొనసాగింపును నిర్ణయించేవి ఈ ఎన్నికలే

ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్/నందివాడ: ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి కావని, రాబోయే ఐదేళ్ల మీ ఇంటి భవిష్యత్‌ను, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయేవి అని కొడాలి నాని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని, చంద్రబాబుకు ఓటు వేస్తే ముగిసిపోతాయన్నారు. బుధవారం ఉదయం నందివాడ, సాయంత్రం గుడివాడ మండలంలోని చినవానిగూడెం, తటివర్రు, సీపూడి, కాశీపూడిలో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన కొడాలి నానిపై పూల వర్షం కురిపిస్తూ గజమాలలతో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై



ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొడాలి నాని

ప్రజలందరూ ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అబద్ధాల మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు రెడీ అయ్యారన్నారు. ఆయన మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

నానికి జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల మద్దతు

నందివాడలో జరుగుతున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘాల నాయకుడు బండి కోటి ఆధ్వర్యంలో అభిమానులు పాల్గొని నానికి మద్దతు తెలిపారు. జరగనున్న ఎన్నికల్లో కొడాలి నానికి గెలుపు కోసం జూనియర్ అభిమానులందరూ పని చేస్తామన్నారు. తొలుత ప్రచారంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలతో సందడి చేశారు. అదేవిధంగా నందివాడ, తటివర్రు, సీపూడి, కాశీపూడిలో మహిళలు కొడాలి నానికి జై కొట్టారు. మార్కెట్‌యార్డ్ చైర్మన్ నాగమణివిక్టర్, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎంపీపీలు గద్దె పుష్పరాణి, పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యులు గోళ్ల రామకృష్ణ, కందుల దుర్గాకుమారి, గుడివాడ మండల పార్టీ అధ్యక్షుడు జాన్‌విక్టర్, సీపూడి సర్పంచ్ థామస్, నందివాడ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు రత్నకుమారి, చంద్రశేఖర్, నాయకులు కల్యాణ్, చిన్ని సత్యదుర్గాప్రసాద్, ఆనంద్, గిరి బాబాయ్, తోట రాజేష్, సురేష్, రామ్మోహనరెడ్డి, రంగారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, కృష్ణారెడ్డి, కోటి, జగదీష్, జగన్, సుందరరావు, కె.నాగరాజు, టి.నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

పేదల ప్రగతికి ప్రతి రూపం జగన్

కైలే అనిల్‌కుమార్

యలమర్రు(పెదపారుపూడి): గత ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతి రూపంగా నిలిచారని పామర్రు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని యలమర్రు, చినపారుపూడి, అప్పికట్ల, జువ్వనపూడి, ఈదులమాద్దాలి, భూషణగుళ్ల, పెదపారుపూడి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారన్నారు. జగనన్న పాలనలో తాను ప్రజలకు సేవకుడిగా పని చేసి నియోజవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన



యలమర్రులో నిర్వహించిన ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కైలే అనిల్‌కుమార్

తనను గెలిపించాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష, ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీలు పానుగుమాటి రజిని, వెలగల పద్మ, సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు చీకుర్తి వరప్రసాద్, పల్లా అరవింద్, తుమ్మల కోటేశ్వరరావు, ఎలిసి డేవిడ్‌రాజు, చిగురుపాటి శ్రీధర్, ఆల రమేష్ పాల్గొన్నారు.

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

పామర్రు: సార్వత్రిక ఎన్నికలకు పామర్రు నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బూసి శ్రీదేవి తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఐదు మండలాల అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 238 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వాటికి అవసరమైన ఈవీఎంలు సిద్ధం చేసినట్లు తెలిపారు. 25 మంది రూట్ ఆఫీసర్లు, 19 సెక్టార్ అధికారులు నియమించామన్నారు. పోలింగ్‌స్టేషన్‌లో విధులు నిర్వహణ నిమిత్తం 1,672 మంది సిబ్బందిని కేటాయించామన్నారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారులదే అని తెలిపారు. ఆ రోజు రాత్రి 11 గంటల వరకు నియోజకవర్గ కేంద్రంలో కంట్రోల్ రూమ్‌కు గ్రామాల్లో జరిగే పరిస్థితులపై సమాచారాన్ని అందించాలన్నారు. అలసత్వం వహించే వారి పట్ల చర్యలు తప్పవన్నారు. సహాయ తహసీల్దార్లు శ్రీపల్లవి, వెంకటలక్ష్మీ, కుసుమ పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలి

పామర్రు: సంక్షేమ పథకాల సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరుడు జగదీష్ సతీమణి అమృత అన్నారు. స్థానిక తోట, 14, 15, 16, 17వ వార్డుల్లో ఆమె బుధవారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌రావుకు రెండు ఓట్లు ఫ్యానుగుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు టీ శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, కాకొళ్ల రాజ్యలక్ష్మి, నాయకులు ఎం.సుబ్రమణ్యం, డి.బాలవెంకటరెడ్డి, ఎస్.సాంబిరెడ్డి, బి.మధురెడ్డి, జె.దివ్య, జక్కుల నందిరాజు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తాడంకిలో..

పమిడిముక్కల: మండంలోని తాడంకిలో జగన్ కోసం సిద్ధం క్యాంపెయిన్ నిర్వహించారు. సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీలక్ష్మి, నాయకులు యేసుగ మస్తాన్‌రావు ఇంటింటికీ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: సంక్షేమ రాజ్యం సీఎం జగన్‌తోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని గురివిందపల్లిలో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ఉమ్మడిశెట్టి ఉదయభాస్కర్, నాయకులు నాగజయరాజు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న నాయకులకే పట్టం కట్టాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత అన్నారు. మండలంలోని కపిలేశ్వరపురంలో సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ సభ్యులు మరీదు రాజ్యలక్ష్మి, కంచర్ల అంకకుమారితో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

పమిడిముక్కల: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి హేమలీనా కోరారు. మండలంలోని చోరగుడి గ్రామంలో బుధవారం ఎంపీటీసీ సభ్యుడు దుర్గారావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఫ్యాను గుర్తుకే ఓటేయాలి

తోట్లవల్లూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని తోట్లవల్లూరు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, సర్పంచ్ పెనుమత్స రాధిక విజ్ఞప్తి చేశారు. తోట్లవల్లూరులో పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావు విజయాన్ని కాంక్షిసూ ప్రచారం నిర్వహించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

గుడివాడ టౌన్: ఎన్నికల కమిషన్ అనేది స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ అని అది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంపీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌గోయింగ్ పథకాలకు చెందిన సొమ్మును లబ్ధిదారుల ఖాతాలో వేయకుండా ఆదేశాలు జారీ చేయడం విచారకరమన్నారు. చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్ ప్రజలకు శాపంగా మారారన్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని కోరారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి



గుడివాడ టౌన్: ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడు బాధ్యతగా స్వీకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. బాలసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగించుకోండి అంటూ ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం ఇనకుదురు జైహింద్ సెకండరీ స్కూల్లో 8వ తరగతి విద్యార్థిని చిత్రించిన ఓ ఫ్లెక్సీ ఎందరినో ఆకర్షిస్తుందని పేర్కొన్నారు.

కొడాలి నానికి మద్దతుగా ప్రచారం



గుడివాడరూరల్: సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి ప్రజలందరూ వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని ఆ పార్టీ నాయకులు చిన్ని సత్యదుర్గాప్రసాద్, గుత్తా నాని పేర్కొన్నారు. మండలంలోని బొమ్ములూరులో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతిఒక్కరూ తమ రెండు ఓట్లు ఫ్యాన్‌గుర్తుపై వేసి మరోసారి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా చిన్ని, గుత్తా మాట్లాడుతూ గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే కొడాలి నానికి అత్యధిక మెజార్టీ వస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కర్రే నాని, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

మొవ్వ: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, కైలే ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. పెదపూడిలో జరిగిన ప్రచారంలో సర్పంచ్ తాతా రజిని, నాయకులు రాంబాబు, పులి రాజాబాబు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ జయమంగళ ప్రచారం

మండవల్లి: మండలంలోని కొల్లేటి లంక గ్రామాల్లో గురువారం ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎమ్మెల్సీ కార్యాలయ సిబ్బంది బుధవారం పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు పులపర్రు, సాయంత్రం 4 గంటల నుంచి చింతపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని తెలిపారు.